# స్నానాలగది

-ఎన్. శివనాగేశ్వరరావు

మేడ గది కిటికీ తెరిచాడు కిరణ్.

ఎదురుగా కనిపించిన దృశ్యం చూడగానే అతని కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. హృదయ స్పందన పెరిగింది.

క్రింద పోర్షన్‌లో ఉండే ఇంటి ఓనరు కూతురు మీనా స్నానాల గదిలో జలకమాడుతున్నది. స్నానాల గదికి పైకప్పు లేకపోవడంతో ఆమె పూర్తి నగ్నంగా కనిపిస్తున్నది.

కిరణ్ ఆ గదిలోకి అద్దెకు దిగి పది రోజులయింది. మేడమీద ఆ ఒక్క గదే ఉంది. కొంచెం ప్రక్కగా చిన్న లెట్రిన్ కమ్ బాత్‌రూమ్ ఉంది. అద్దె మూడు వందలు. ఆ గది అంత పెద్దదీ కాదు– చిన్నదీ కాదు. అతను బ్రహ్మచారి కావడంతో పెద్ద ఇబ్బందేమీ అనిపించలేదు.

ఆ పది రోజులల్లో కిరణ్ మేడమెట్లు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు మీనాను చూస్తూనే ఉన్నాడు. పిల్ల పిట పిటలాడుతుంది అనుకున్నాడు కూడా. మీనాలో అందం కన్నా ఆకర్షించేది అంగసౌష్ఠవం. ఒక్కసారి మీనాను కౌగలించుకుంటే... అన్న ఊహ ఈ పది రోజుల్లో అతనికి చాలాసార్లు వచ్చింది.

రాత్రి పడుకునేటప్పుడు మీనా తప్పనిసరిగా జ్ఞాపకం వచ్చి నిద్రపట్టేది కాదు. ఒళ్ళంతా ఏదో హాయి కోసం పరితపించేది. నిదురపట్టినా మీనా కలలో కన్పించి కవ్వించేది.

కిరణ్ రోజూ నిద్ర లేచేసరికి ఎనిమిది అయ్యేది. ఈ రోజు పవర్ కట్ మూలాన ఆరింటికే మెలకువ వచ్చింది. గాలికోసం కిటికీ తెరవగానే కనిపించిందా అపూర్వ దృశ్యం!

మీనా ఒంటికి సబ్బు రాసుకుంటున్నది. చేతుల కదలికకు అనుగుణంగా ఆమె అందాలు కదులుతున్నాయి. ఆ కదలికలలు మనోహరంగా ఉన్నాయి. ఎటువంటి బంధనాలు లేని పొంకాలు పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్నాయి. పైట చాటున చూసిన వాటికి... స్వేచ్ఛగా గాలిపోసుకుంటున్న వాటికి పొంతనలేదు.

ఆమె మగ్గుతో నీళ్ళు భుజాలమీద పోసుకుంటున్నది. ఆకాశం నుంచి కురిసిన చినుకులు హిమాలయాల మీదపడి జారి నదిగా మారి సముద్రంలో కలిసినట్లు... ఆమె భుజాల మీద నుంచి నీటి బిందువులు ఎత్తయిన చనుకట్టు మీద నుంచి జారి మెలి తిరిగిన నడుమును, లోతయిన నాభిని తాకి మరింత లోతుకు జారుతున్నాయి.

మరో అయిదు నిమిషాలకు మీనా స్నానం ముగిసింది. ఒంటికి టవల్ చుట్టుకుని, స్నానాల గది తలుపు తీసి ఇంటిలోనికి వెళ్ళిపోయింది. ఆకాశంలో అందమైన ఇంద్ర ధనస్సు క్షణం మెరిసి మాయమయినట్టు అనుభూతి చెందాడు కిరణ్.

చాలాసేపటి వరకు అతని కనుల ముందు ఆమె అందాలే కదాడాయి. బ్రష్ చేసుకుని, స్నానం అయిందనిపించి, డ్రెస్ చేసుకుని బ్రేక్ ఫాస్ట్ కని హోటల్‌కి బయలుదేరాడు. మెట్లు దిగుతుంటే పూలు కోస్తూ కనిపించింది మీనా.

కిరణ్‌కి ఆమె దుస్తుల మాటున దాగిన అందాలు మరలా జ్ఞాపకానికి వచ్చాయి. ఒంట్లోని రక్తమంతా కళ్ళలోకి వచ్చినట్టు అతని కళ్ళు అరుణిమ దాల్చాయి.

చకచకా మెట్లు దిగి మీనాను దాటుకుని బయటకు నడిచాడు.

ఆఫీస్‌కి వెళ్ళినా కిరణ్ ఆలోచనలు మీనా చుట్టూనే తిరిగాయి. స్నానాల గది మాటున ఆమె సుందర రూపం అతను క్షణమైనా మరువలేకపోయాడు. మీనా ప్రతిరోజూ ఉదయాన్నే స్నానం చేస్తుంది. ఆ సమయానికి నిద్ర లేవగలిగితే ఆమె అందాలతో కనువిందు చేసుకోవచ్చు అనుకున్నాడు కిరణ్. అతని మనసు కాలం కన్నా వేగంగా... మరునాటి ఉదయం వైపు పరుగు తీసింది.

అంతలో కిరణ్‌కి మరొక ఆలోచన వచ్చింది. మీనా సాయంత్రపు వేళ కూడా స్నానం చేస్తుందేమోనన్న ఆ ఆలోచన అతని ఏకాగ్రతను దెబ్బతీసింది. ఆఫీస్ పనిమీద మనసు లగ్నం చేయలేకపోయాడు. కాలు నిలవలేదు. పరిస్థితి గమనించిన కిరణ్ మరిక లాభం లేదని పర్మిషన్ తీసుకుని ఆఫీస్ నుంచి బయటపడ్డాడు.

హోటల్‌లో భోజనం చేసి, రూమ్ చేరాడు. తలుపు వేసుకుని, కిటికీ



కొద్దిగా తెరిచి స్నానాల గది వంక చూడసాగాడు. కొంచెం సేపు చూశాక విసుగనిపించింది. అప్పుడు సమయం మూడయింది. ఆ సమయంలో ఎవరైనా స్నానం చేస్తారా? అన్న ఆలోచన వచ్చింది. వేసవి కూడా కాదు. సన్నటి చలిగాలి మొదలైన రోజులవి.

కొంచెం సేపు విశ్రాంతికని... మంచం మీద వాలాడు. సన్నగా కునుకు పట్టింది. నిద్రలో... స్నానాలగది... నగ్నంగా స్నానం చేస్తున్న మీనా... కిటికీలోంచి కిరణ్ చూస్తున్నాడు. హఠాత్తుగా మీనా మేడమీద గది వంక చూసింది. కిటికీలోంచి తన అందాలను చూస్తున్న కిరణ్‌ను చూడగానే పెద్దగా అరచి, ఒంటికి లంగా చుట్టుకుని ఇంటిలోకి పరుగు

'కిరణ్‌కి ఆమె దుస్తుల మాటున దాగిన అందాలు మరలా జ్ఞాపకానికి వచ్చాయి. వొంట్లోని రక్తమంతా కళ్ళలోకి వచ్చినట్టు అతని కళ్ళు అరుణిమ దాల్చాయి.'

తీసింది. కిరణ్‌కి మెలకువ వచ్చింది. కల నిజమవదు కదా? అని క్షణం భయపడ్డాడు. మీనా చూడకుండా జాగ్రత్తపడాలని భావించాడు.

అతని దృష్టి వాల్ క్లాక్ మీద పడింది. అయిదు దాటింది. అంతసేపు నిద్ర పోయినందుకు బాధపడ్డాడు కిరణ్. మరుక్షణం... ఒక్కుదుటున మంచం మీద నుంచి లేచి కిటికీ ప్రక్కన చేరాడు.

అప్పుడే మీనా భుజం మీద టవల్ వేసుకుని స్నానాలగది వైపు నడుస్తు న్నది. అది చూడగానే... కిరణ్ తను సరైన సమయానికి సిద్ధమైనట్టు గుర్తించాడు. తన పంట పండింది అను కుంటూ 70 MM సినిమా చూడ్డానికి ఉత్కంఠతతో ఎదురుచూడసాగాడు.

అయితే క్షణంలోనే తీవ్రమైన ఆశా భంగానికి గురయ్యాడు. అతనూహిం చినట్లు మీనా బట్టలు విప్పదీసి స్నానం చేయలేదు. కేవలం సబ్బుతో ముఖం కడుక్కుని టవల్‌తో తుడుచుకుంటూ బయటకు వచ్చింది.

కిరణ్‌కి ప్రాణం ఉసూరుమనిపిం చింది. ఆఫీస్ ఎగ్గొట్టి మరీ వచ్చి నందుకు ప్రతిఫలం శూన్యం. అతను మంచం మీద కూలబడ్డాడు.

మరిక గదిలో ఉండలేకపోయాడు. బయటకు పోయి ఫస్ట్ షో సినిమా చూసి, హోటల్ భోంచేసి గది చేరాడు.

ఉదయమే మెలకువ రాదేమోనన్న సందేహంతో అయిదు గంటలకు అలారం పెట్టాడు. చాలాసేపటి వరకు నిదురపట్టలేదు. కనులు మూసుకున్నా మీనా అందాలే మదిలో మెదిలి గిలి గింతలు పెట్టసాగాయి. ఆమె అంగ సౌష్టవం గుర్తుకు రాగానే భగవంతుడ్ని మించిన మహాశిల్పి మరొకరు లేరని భావించాడు కిరణ్.

నిద్రపట్టేసరికి పన్నెండు దాటింది. అలారం మోగకుండానే వాలుగింటికే మెలకువ వచ్చింది. కిటికీ తెరచి చూశాడు. చీకటి తెరలు ఇంకా తొల గలేదు. మరలా మంచం మీద పడు కుంటే నిద్రపట్టలేదు. ఏం చేయాలో తోచలేదు. బ్రష్ చేసుకున్నాడు. పాత నవల కొంచెం సేపు చదివాడు. బ్రెడ్ ముక్కలు ఉంటే తిన్నాడు. తెల్లవా రింది.

కిరణ్ కిటికీ దగ్గర చేరి టెన్షన్‌గా మీనా కోసం ఎదురు చూడసాగాడు. ఆరు గంటల సమయానికి మీనా బక్కెట్‌తో నీళ్ళు, టవల్ తీసుకుని స్నానాల గది చేరింది. అది చూడగానే కిరణ్ కళ్ళు మెరిశాయి. కిటికీ తలుపు మూసేసి ఆమెకు తను కనిపించే అవకాశం లేకుండా కొద్దిగా తెరచి చూడసాగాడు.

మీనా ముందుగా చీరవిప్పి స్నానాల గది తలుపు మీద వేసింది. తరు వాత జాకెట్, లంగా కూడా చీర సరసన చేరాయి. ఆమె అందాలను ఆబగా చూడసాగాడు. ఆమె కదలికలు అతని రక్తపోటును పెంచాయి. రెప్ప పాటు వేయక ఆమె ఎద పొంగులను, శిల్పాకృతిని చూడసాగాడు.

మీనా ఆ రోజు తలస్నానం చేయ డంతో... ఆ రోజు ఆమె అందాలను మరింతసేపు వీక్షించాడు కిరణ్. మీనా స్నానం ముగించి... టవల్ చుట్టు కుని వెళ్ళిపోయింది. కిరణ్, కనుల ముందు సుందర స్వప్నం కరిగిపోయి నట్టుగా ఫీలయ్యాడు.

మరికొంచెం సేపటికి 'ఏవండీ!' అన్న పిలుపు వినవచ్చింది. ఆ స్వరం మీనాదని గుర్తు పట్టిన కిరణ్ హుషా రుగా తలుపు తీసి 'లోనికి రండి!' అని ఆహ్వానించాడు. 'అమ్మ మీకు కాఫీ ఇమ్మంది' అని కాఫీ కప్పు అందిం చింది మీనా.

'మీకెందుకు శ్రమ. హోటల్‌కి వెళ్ళే వాడిని కదా!' అన్నాడు కిరణ్ కాఫీ కప్పు అందుకుంటూ. 'ఈరోజు హోటల్స్ స్ట్రయిక్ అని నాన్నగారు చెప్పారు. అందుకే ఈరోజు మీకు భోజనం క్యారియర్ కూడా సిద్ధం చేస్తున్నాము' అంది మీనా.

'థేంక్స్' అన్నాడు కిరణ్ ఆమె అందాన్ని పరికిస్తూ. 'వస్తాను' అని మెట్లు దిగి వెళ్ళిపోయింది మీనా.

కిరణ్ కాఫీ త్రాగుతూ ఇంటి ఓనరు వాళ్ళ అభిమానానికి మనసులో సంతో షించాడు. అంతలో అతనికి ఒక అను మానం వచ్చింది. తను బ్రహ్మచారి. వాళ్ళమ్మాయికి ఇంకా పెళ్ళికాలేదు. ఇలా అభిమానం చూపుతూ తన మీదకు వల విసరడం లేదు కదా! అని ఆలోచించాడు.

కిరణ్ ఆఫీస్‌కి బయలుదేరాడు. అతను మెట్లు దిగుతుండగా మీనా ఎదురు వచ్చి భోజనం క్యారియర్ ఉంచిన బేగ్ అందించింది. అతను థేంక్స్ చెప్పి బేగ్ అందుకున్నాడు. అలా అందుకోవడంలో కావాలనే చేయి తగి లించాడు. అయితే మీనా అది గమనించలేదు. లోనికి వెళ్ళిపోయింది.

ఆ సాయంత్రం ఆఫీస్ నుంచి వస్తూ కిరణ్ ఒక అరకేజీ స్వీట్స్ కొన్నాడు. ఇల్లు చేరగానే మీనాను పిలిచి క్యారి యర్‌తో పాటు స్వీట్ పాకెట్ అందిం చాడు. ఆమె మొహమాటంగా అందు కుంది.

వారం తరువాత ఓ సాయంత్రం

కిరణ్ ఆఫీస్ నుంచి వచ్చేసరికి అతని రూమ్ నీట్‌గా సర్ది ఉంది. అంత కుముందు చిందరవందరగా ఉన్న రూమ్‌ని అంత నీట్‌గా ఎవరు సర్ది ఉంటారా? అని ఆలోచించాడు కిరణ్. అది తప్పక మీనా పని అని గుర్తిం చాడు.

మీనా కనిపించినప్పుడు అదే విషయం అడిగాడు. "ఇల్లు కదిగి చాలారోజుల యింది. మీ ఇంట్లో ఆడవాళ్ళు లేరు కదా? అని నేనే కడిగాను. పనిలో పనిగా గది సర్దాను" అంది మీనా. ఆమె మాటల్లో వినయం, అభిమానం సమపాళ్ళలో ఉండడం గమనించాడు కిరణ్.

అంతలో అతనికి ఇంటి ఓనరు మీద మరలా అనుమానం వచ్చింది. వాళ్ళు కావాలనే తమ కూతుర్ని తన మీదకు ఉసిగొల్పుతున్నారేమో అనుకున్నాడు.

ఒకరోజు మీనా తండ్రి గంగాధరం కిరణ్ వద్దకు వచ్చి "బాబూ! రేపు మా అమ్మాయికి పెళ్ళిచూపులు. అబ్బాయి ఏదో ఉద్యోగం చేస్తున్నాడని చెప్పారు. ఆ ఉద్యోగాల సంగతి నాకంతగా తెలీదు. రేపు సాయంత్రం ఆఫీస్ నుంచి త్వరగా వచ్చి, పెళ్ళిచూపుల సమయంలో అబ్బాయిని కాస్త వివ రాలు అడుగు" అని అభ్యర్థించాడు.

కిరణ్ అందుకు సమ్మతించాడు. అప్పుడు అతనికో విషయం అర్థమ యింది. వాళ్ళు తన మీద చూపిస్తున్న అభిమానం నిజమైనదే! మీనాను తనకు కట్టబెట్టాలన్న ఉద్దేశ్యం వారికి లేదు. అది నిర్ధారణ అవగానే, అంత కుముందు వారిని అనుమానించినం దుకు సిగ్గుపడ్డాడు.

మరునాడు పెళ్ళిచూపుల కార్యక్ర



మీనా స్నానం ముగించి టవల్ చుట్టుకుని వెళ్ళిపో యింది. కిరణ్ కనుల ముందు సుందర స్వప్నం కరిగిపోయినట్టుగా ఫీల య్యాడు.

మానికి కిరణ్ హాజరయ్యాడు. కొద్ది పాటి అలంకారంతో మీనా బంగారు బొమ్మలా మెరిసిపోతున్నది. కిరణ్ మీనా మీద నుంచి దృష్టి మరల్చి పెళ్ళికొడుకును ఇంటర్వ్యూ చేశాడు. అతని మాటలను బట్టి అతనో ప్రయివేట్ కంపెనీలో టెంపరరీగా పని చేస్తున్నట్టు గ్రహించాడు. ఆ కంపెనీ కూడా అంత మంచిది కాదు.

వాళ్ళు వెళ్ళాక అదే విషయం గంగాధరం గారితో చెప్పాడు. టెంపరరీ ఉద్యోగానికి వాళ్ళడిగిన వలబై వేలు కట్నం చాలా ఎక్కువ అని కూడా చెప్పాడు. గంగాధరంగారు చిన్నగా నవ్వి 'ఉద్యోగం మంచిదే అయినా అంత కట్నం ఇచ్చుకోలేను బాబూ! కాబట్టి ఈ సంబంధం వదులుకోవడమే!' అన్నాడు.

మరునాడు మీనా ఒంటరిగా కనిపించినప్పుడు 'మీనా! నిన్న వచ్చిన కుర్రాడు నచ్చాడా?' అని అడిగాడు. "నా అభిప్రాయానికి విలువ ఉంటుందా? అయినా నాకు నచ్చినవాడు మెడలో తాళి కడతాడా?' అంది.

ఆ మాట అనడంతో ఆమె కన్నులలో కదలాడిన పల్చటి విషాదచ్ఛాయ కిరణ్ దృష్టిని దాటిపోలేదు. ఆమెకి నచ్చినవాడెవరో కిరణ్‌కి అర్థమయింది. ఆమె మనసులోని అభిమానం... అనురాగం... మూర్తిగా రూపుదిద్దుకుంటే ఆ రూపం 'తను'. కిరణ్ ఆ విషయం స్పష్టంగా గ్రహించాడు.

మరునాటి ఉదయం మీనా స్నానం చేసే సమయానికి, కిటికీలోంచి ఆమె సుందరరూపం చూసిన కిరణ్ మునుపటిలా ఎంజాయ్‌చేయలేకపోయాడు. మనసులో ఏదో తెలియని బాధ. 'నచ్చినవాడు మెడలో తాళి కడతాడా?' అన్న మీనా ప్రశ్న మనసులో మెదిలింది. అతను కిటికీ విడిచి మంచం మీద వాలాడు.

అతను ఆఫీస్‌కు బయలుదేరుతుండగా మీనా కాఫీ కప్పుతో వచ్చి "నేను పెద్దగా చదువుకోలేదు. అయినా మా వాళ్ళకు బరువుగా ఉండదలచుకోలేదు. ఏదయినా చిన్న ఉద్యోగం చూసి పెట్టండి" అంది.

కిరణ్ చిన్నగా నవ్వి "డిగ్రీలు చదివిన వారికే ఉద్యోగాలు లేవు. ఏ చదువూ లేని నీకు ఉద్యోగం ఎవరిస్తారు?" అన్నాడు. ఆమె దిగులుగా తలదించుకుంది.

అంతలో అతని దృష్టి ఆమె జాకెట్ మీద పడింది. వీపు మీద చిరిగి ఉంది. అదే విషయం ఆమెకు చెప్పాడు. ఆ విషయం కిరణ్ ద్వారా తెలుసుకోగానే ఆమె ఎంతో సిగ్గుపడింది. వెంటనే పైటకొంగు భుజాల చుట్టూ కప్పుకుని వడివడిగా వెళ్ళిపోయింది.

ఆ దృశ్యం కిరణ్ మనసులో హత్తుకుపోయింది. ఆఫీస్‌కి వెళ్ళినా అతని కనుల ముందు మీనావే కదలాడింది. జాకెట్ చిరిగిన విషయం తెలియగానే ఎంత సిగ్గుపడింది. చిరుగులోంచి కనిపిస్తున్న తన మేను ఒక మగాడి దృష్టిలో పడిందని తెలియగానే సిగ్గుతో చితికిపోయింది. అదే ఆమె అందాలను తను నగ్నంగా చూస్తున్నట్టు తెలిస్తే, ఆమె పేదరికాన్ని పరిహసిస్తున్నట్లుగా భావించి చచ్చిపోతుందేమో! తనెంత తప్పు చేశాడు? అని బాధపడ్డాడు కిరణ్. ఆమె ముందు తాను అల్పుడిగా ఫీలయ్యాడు.

ఆ రోజు ఫెస్టివల్ అడ్వాన్స్ అందింది. కిరణ్, అందులో కొంత డబ్బు గంగాధరం గారికి ఇచ్చి "మీ స్నానాల గది కప్పు వేయించండి. నేను కొంతకాలం మీకు అద్దె ఇవ్వను. బాకీ తీరిపోతుంది" అన్నాడు.

"ఎప్పటినుంచో చేయించలేకపోయిన పని ఇప్పుడు నీవలన పూర్తికాబోతున్నది. సంతోషం బాబూ!" అన్నారు ఆయన.


నెల రోజుల తరువాత కిరణ్, మీనాను దగ్గరకు పిలిచి "ఏదైనా ఉద్యోగం చూడమన్నావు. చూశాను. చేస్తావా?" అని అడిగాడు.

'చేస్తాను' అంది మీనా స్థిరంగా.

"నా భార్య పోస్టింగ్ ఇద్దామనుకుంటున్నాను. చేస్తావా?" అన్నాడు కిరణ్. ఆమె కళ్ళు మెరిశాయి. ఆ మెరుపు పసిగట్టాడు కిరణ్. 'నిజంగా!' అంది ఆమె ఆశ్చర్యం నుంచి తేరుకోకుండా.

'నీమీద ఒట్టు' అని ఆమెను దగ్గరకు తీసుకుని నుదుటి మీద చుంబించాడు కిరణ్. మేడ గది కిటికీలోంచి చందమామ కనిపిస్తున్నది.

అతని దృష్టి క్రింద ఉన్న స్నానాల గది పైకప్పు మీద పడింది. తన తప్పు సమాధి చేయబడినట్టు తృప్తి చెందాడు కిరణ్. ◆




# మన పార్లమెంట్ భవంతి

ఢిల్లీలో వున్న పార్లమెంట్ హౌస్ డిజైన్‌ని సర్ ఎడ్వర్డ్లు టైన్స్, సర్ హెర్బట్ బేకర్ కలసి రూపొందించారు. పిల్లర్స్‌తో, ఎర్రరాతిలో కట్టిన పార్లమెంట్ హౌస్ బిల్డింగ్ గుండ్రంగా వుంటుంది. దీన్ని నిర్మించడానికి ఆరేళ్ళు పట్టింది. అప్పట్లో 83 లక్షల రూపాయలు ఖర్చయింది.

దీని చుట్టుకొలత మైలులో మూడో వంతు వుంటుంది.

గ్రౌండ్ ఫ్లోర్‌లో, కారిడార్‌లోని గోడలకి ఇండియన్ చిత్రకారుల ఫోటోలు తగిలించి వుంటాయి.

బ్రిటిష్‌వాళ్ళు దీన్ని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కోసం (ఇప్పటి లోక్‌సభ) కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌కి (ఇప్పటి రాజ్యసభ) ప్రిన్సెస్ ఛాంబర్ కోసం (ఇప్పటి లైబ్రరి రీడింగ్ రూం) నిర్మించారు. ఈ మూడు విభాగాలని 'సెంట్రల్ హాల్' ద్వారా కనెక్ట్ చేశారు. అర్ధచంద్రాకారంలో వుండే లోక్‌సభ విభాగంలో 550 మంది సభ్యులు కూర్చోవచ్చు. దీనికున్న మొదటి అంతస్తులోని గేలరిలో విజిటర్స్ కూర్చోవచ్చు. రాజ్యసభ కూడా అర్ధ చంద్రాకారంలో వుంటుంది. అయితే ఇందులో 250 మంది సభ్యులు మాత్రమే కూర్చోవచ్చు. ఈ సెంట్రల్ హాల్‌లోనే ఆగస్టు 15 అర్ధరాత్రి బ్రిటిష్‌వారి నించి భారతదేశానికి స్వతంత్రం వచ్చింది. ఇక్కడే ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ చోటు చేసుకుంది. అంతేకాదు, డిసెంబర్ 1946 నించి జనవరి 1950 దాకా లోక్‌సభ సమావేశాలు ఇక్కడే జరిగేవి. భారతీయ రాజ్యాంగం కూడా ఇక్కడే తయారైంది. ప్రస్తుతం ఇక్కడ రాజ్యసభ, లోక్‌సభల జాయింట్ సెషన్స్‌ని నిర్వహిస్తున్నారు. ఇతర దేశాల ప్రధానమంత్రులు, అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులని అడ్రస్ చేసేది కూడా సెంట్రల్ హాల్‌లోనే.

పార్లమెంట్‌కి అనెక్స్‌గా, కొత్తగా కట్టిన ఓ బిల్డింగ్‌ని 24 అక్టోబర్ 1975న అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభోత్సవం చేసింది. ఈ బిల్డింగ్‌లోని మూడు వింగ్స్, ఇంకా పోస్టాఫీస్, బ్యాంక్, స్పీకర్స్ ఆఫీస్, ఆడిటోరియం, చిన్న హాస్పటల్, ప్రైమ్ మినిస్టర్, మినిస్టర్ ఆఫ్ పార్లమెంటరీ ఎఫైర్స్ ఆఫీసులున్నాయి.

మన పార్లమెంట్ బిల్డింగ్ మీద ఓ జోక్ కూడా వుంది. అదెంత గుండ్రంగా వుంటుందో అందులోని సభ్యుల తెలివితేటలు కూడా గుడ్డుసున్నాయేట.

—డి. పద్మజ.